

ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన లక్ష్మీనాయక్ తండా గిరిజన యువకులు



బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జక్రాన్‌పల్లి మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

కాంగ్రెస్, బీజేపీ నుంచి వందల సంఖ్యలో చేరిక

# గులాబీ జోరు.. ప్రతిపక్షాలు బేజారు

వేల్పూర్/డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/ఆర్మూర్/సదాశివనగర్/భిక్కనూరు/కామారెడ్డి/నిజాంసాగర్, నవంబర్ 7: బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతున్నది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ గూటికి వస్తున్నారు. దీంతో ప్రతిపక్షాలు ఆగమాగం అవుతున్నాయి. బాల్కొండ నియోజకవర్గంలోని బాల్కొండ, మోర్తాడ్, భీమ్‌గల్, ఏర్గట్ల మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సుమారు వంద మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు జక్కుల నవీన్, సొసైటీ డైరెక్టర్ అబ్బన్న, లక్ష్మణ్, మోహన్, సాయిలు, మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు సాత్‌పుతే మనోజ్, అంజు, ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఎం.నవీన్ భూమేశ్, సురేశ్, బాల్కొండ మండలం బోదేపల్లి కాంగ్రెస్ ప్రెసిడెంట్ నోముల శ్రీనివాస్, కార్యకర్తలు, భీమ్‌గల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లింబాద్రి, సురేశ్, గంగాధర్, కార్యకర్తలు ఉన్నారు.

**బాజిరెడ్డి సమక్షంలో వందలమంది చేరిక**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో వందల మంది బీఆర్ఎస్‌లో చేరగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లికి చెందిన వివిధ సంఘాల సభ్యులు 270 మంది బీఆర్ఎస్‌లో చేరారు. జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ, మునిపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 400 మంది సర్పంచ్ సురేశ్, ఎంపీటీసీ పద్మా రాజమల్లు, ఎంపీపీ విమలారాజు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాల్దా సొసైటీ మాజీ వైస్‌చైర్మన్ ప్రతాప్‌రెడ్డితోపాటు గూపన్‌పల్లి మాజీ ఎంపీటీసీ మహంతం లక్ష్మణ్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా, వారిని పార్టీలోకి బాజిరెడ్డి, వీజీ గౌడ్ సాదరంగా ఆహ్వానించారు. మోపాల్ మండలం కంజర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్ ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

**జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో సెటిలర్స్..**

ఆర్మూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన సెటిలర్స్ అసోసియేషన్ సభ్యురాళ్లతోపాటు ఆర్మూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అంకాపూర్‌లోని తన నివాసం వద్ద గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**60 మంది గిరిజన యువకుల చేరిక**

సదాశివనగర్ మండలం లక్ష్మీనాయక్ తండాకు చెందిన 60 మంది గిరిజన యువకులు బీఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, మోహన్ సింగ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ తన క్యాంప్ కార్యాలయంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**కామారెడ్డిలో వందల మంది..**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రామేశ్వరపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌కిషన్ గౌడ్, అడ్లూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు అఫీజ్, సోషల్ మీడియా కన్వీనర్ మనోజ్ యాదవ్ బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 24, 25వ వార్డుల్లోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యర్తలు 150 మంది బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

బీజేపీ భిక్కనూరు మండల మాజీ అధ్యక్షుడు సురేశ్‌గుప్తా అంతంపల్లి గ్రామంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న ఆర్మూర్ పట్టణానికి చెందిన సెటిలర్స్ అసోసియేషన్ మహిళలకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, రాష్ట్ర నాయకుడు వేణుగోపాల్‌రావు



బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ భిక్కనూర్ మండల మాజీ అధ్యక్షుడికి గులాబీ కండువా కప్పుతున్న ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి



రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న ఖిల్లా డిచ్‌పల్లి లాల్ బహదూర్ యూత్ సభ్యులు



కామారెడ్డి ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సమక్షంలో సీఎం కేసీఆర్‌కు మద్దతు ప్రకటిస్తున్న జనగామ ముదిరాజ్ సంఘ మహిళలు

## బీఆర్ఎస్‌కు

# వెల్లువలా మద్దతు

నిజామాబాద్ రూరల్/డిచ్‌పల్లి/బీబీపేట్, నవంబర్ 7: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు డిచ్‌పల్లి మండలం ఖిల్లా డిచ్‌పల్లికి చెందిన 150 ముదిరాజ్ కుటుంబాలు, 200 మంది అంబేద్కర్ యూత్, లాల్ బహదూర్, జై భీం యూత్ సభ్యులు, ధర్పల్లి మండలం హోన్నాజీపేట గ్రామ యాదవ కులస్తులు 100 మంది కారుగుర్తుకే ఓటేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తీర్మాన పత్రాలను బాజిరెడ్డికి గోవర్ధన్‌కు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, రూరల్ సెగ్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి వీజీగౌడ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌లు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ వెంటే ముదిరాజ్ సంఘ మహిళలు..**

కామారెడ్డి నుంచి కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని బీబీపేట్ మండలం జనగామకు చెందిన ముదిరాజ్ సంఘ మహిళలు ముక్తకంఠంతో తెలిపారు. బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

### ▪ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్

కామారెడ్డి, నవంబర్ 7 : దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్‌ను కామారెడ్డి నుంచి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగిని శంకర్ పిలుపునిచ్చారు. ఆయనకు తమ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. జిల్లాకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్.. మాట తప్పకుండా ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి ఢిల్లీకి పంపారని గుర్తుచేశారు. దళితబంధు, దేశం గర్వించేలా 125 అడుగుల రాజ్యాంగ నిర్మాత విగ్రహం, సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టి దళితుల ఆత్మగౌరవం నిలబెట్టారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని తప్పకుండా లక్ష మెజారిటీతో గెలిపిస్తామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ భిక్కనూర్, దోమకొండ, బీబీపేట్ మండలాల అధ్యక్షులు రామస్వామి, శివరాములు, రాములు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు